జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




ప్రజాజ్యోతి మహబూబ్‌నగర్ బుధవారం 3 డిసెంబర్ 2025 పేజీలు:4

## పాలెం వేంకటేశ్వర స్వామి దేవాలయ
# హుండీ లెక్కింపు



2 లో

## శాంతియుత గ్రామ ఎన్నికలకు రాజకీయ పార్టీలు
# సహకరించాలి

**–మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి**

**– క్రిటికల్ బూత్‌లలో కట్టుదిట్టమైన భద్రత, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వి.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల మోడల్ కోడ్‌ను కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలోని మొత్తం 3674 పోలింగ్ కేంద్రాల్లో మూడు దశల్లో 999 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తెలిపారు. ఈ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా జరిగేలా వెబ్‌కాస్టింగ్, సీసీటీవీలు, సూక్ష్మ పర్యవేక్షకులు (మైక్రో అబ్జర్వర్లు), అలాగే కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన

మిగతా2లో..



## మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు
# ఫిర్యాదు చేయాలి

**–జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్**



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 02 ప్రజా జ్యోతి**

మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేయాలనీ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీసంగ్రామ్ సింగ్ " ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ "పోస్టర్ ను ఆవిష్కరించారు. పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలోసైబర్

మిగతా2లో..



# ఎన్నికల భద్రత కట్టుదిట్టం

**–సమస్యాత్మక గ్రామాల్లో భారీ ఫ్లాగ్ మార్చ్**

**–ప్రజల్లో నమ్మకం, శాంతి వాతావరణం కోసం పోలీసులు ముందడుగు**



## పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా
# కృషి చేయాలి

**–డీఈఓ రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 02ప్రజా జ్యోతి**

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంతోపాటు తెలకపల్లి, పెద్దపల్లి, ఆలేరు గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత

మిగతా2లో..



## శాంతియుత గ్రామ ఎన్నికలకు రాజకీయ పార్టీలు

# సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సందేహాలను పరిష్కరించామని, వారి సూచనలు కూడా పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు పరిశీలన సమయంలోనే నమోదు చేయాలని, ఆలస్యంగా ఇచ్చే అభ్యంతరాలు స్వీకరించబోవని స్పష్టం చేశారు. మొదటి దశ స్క్రూటినీ పూర్తయిందని తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద తిరస్కరణకు గురైనవారు అప్పీల్ చేయవచ్చని, అయితే ఆర్‌డీవో వద్ద అప్పీల్ తిరస్కరించబడితే అది తుది నిర్ణయం అవుతుందని చెప్పారు. తుది అభ్యర్థుల జాబితాలో పేర్ల అక్షరక్రమం ఆధారంగా ఎలక్షన్ సింబల్ కేటాయిస్తామని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయంలో వివాదాలు లేకుండా ఉండేందుకు మంచి ప్రవర్తన కలిగిన ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా తమ అభ్యర్థులను కూడా మార్గనిర్దేశం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి సీఈఓ ఇన్‌చార్జి డిపిఓ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎం ఐ ఎం తదితర పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల భద్రత కట్టుదిట్టం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ భద్రతా చర్యలను బలోపేతం చేస్తోంది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు మంగళవారం రూరల్ మండలంలోని గాజులపేట, జమిస్తాపూర్, ధర్మాపూర్ వంటి సమస్యాత్మక గ్రామాల్లో విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు నేతృత్వంలో జరిగిన ఈ చర్యతో గ్రామాల ప్రధాన వీధులు, పోలింగ్ కేంద్రాలు, సున్నిత హాట్‌స్పాట్ ప్రాంతాల్లో పోలీసు నిఘా మరింత పెంచబడింది.

ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసు వాహనాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, రూరల్ పోలీస్ ఫోర్స్ పాల్గొనగా, ప్రజల్లో భద్రతా భావం, నమ్మకం పెంపు ప్రధాన లక్ష్యంగా ఉందని అధికారులు వెల్లడించారు.

ఫ్లాగ్ మార్చ్‌లో కీలక అంశాలు : హాట్‌స్పాట్ ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద రాత్రి పర్యవేక్షణ బలోపేతం, డబ్బు, మద్యం, ప్రలోభాల పంపిణీపై ప్రత్యేక నిఘా, ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన, ఇంటింటికి వెళ్లి ఎన్నికల చట్టాలు, భద్రతా సూచనలు వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,

"ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎవరి ప్రలోభాలకు గానీ ఒత్తిడులకు గానీ లోను కావద్దు. చట్ట ఉల్లంఘనకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని స్పష్టం చేశారు.

అలాగే అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ రవాణా, బెదిరింపులు గమనించిన వెంటనే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ చర్యలతో ఎన్నికలు శాంతియుత, నిష్పాక్షిక వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ సన్నద్ధతను మరొక్కసారి చాటింది. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ విజయ్ కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది, భారీ సంఖ్యలో రూరల్ పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలతో పాటు పెద్దూరు, పెద్దపల్లి, ఆలేరు ప్రాథమిక పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ పాఠశాలకు హాజరైన విద్యార్థు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి సబ్జెక్టులలో ఉన్న సిలబస్ పై అరా తీశారు. ఉపాధ్యాయులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం వివరాలను తెలుసుకొని విద్యార్థులకు అందించే ఆహార పదార్దాలను పరిశీలించారు. ఈసందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు, సమయానికి నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి సారించి, తరగతి గదులుపరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పదవ తరగతి పరీక్షల సమయంసమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చి, ప్రత్యేక క్లాసులను నిర్వహించి, విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మెరుగైనఫలితాలు సాధించాలని, పదో తరగతి సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పరిశీలించి సలహాలు సూచనలు అందజేశారు. మార్చి 16 నుంచి 10వ, తరగతి పరీక్షలు ఉన్నందున, మెరుగైన ఫలితాలు సాధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేలాప్రత్యేకప్రణాళిక తయారు చేసుకొని విద్యార్థులను పరీక్ష కాలపరిమితిలో సమాధానాలు రాసేలా ప్రతిరోజు కొంత సమయంలో చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి సన్నద్ధం చేయాలని ఆదేశించారు.

10వ, తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం అవసరమైన అన్ని పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. డి. ఈ. ఓ వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా దేవి వీర రాణి

**కొల్లాపూర్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థిగా దేవి వీరరాణి భర్త మూలే మేఘరాజు నామినేషన్ దాఖలు పెంట్లవెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఎలక్షన్ అధికారులకు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో మూలే మేఘరాజు, కోట్ల షేక్ షావాలి, బోడ చెన్నకేశవులు, గోవు కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తితో సేవ నారికెల పడి పూజలో పాల్గొన్న ఆనంద్‌కుమార్ గౌడ్

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి బ్యూరో )**




నగరంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం నిర్వహించిన నారికెల పడి పూజ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలుగొండ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. గురుస్వామి శర్మ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, దేవస్థాన పూజారులు మరియు అయ్యప్ప మాలధారులు శ్రద్ధాభక్తులతో పాలుపంచుకున్నారు.

అనంతరం అయ్యప్ప స్వాములతో కలిసి బిక్షస్వీకరణ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల అనుబంధం, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక మార్గంలో అయ్యప్ప మాలదారణలో పొందే మానసిక శాంతిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కుమార్ గౌడ్, సీమ నరేందర్ గురుస్వామి సహా పలువురు స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


## మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు

# ఫిర్యాదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర పోలీసుల "ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్" కార్యక్రమంప్రారంభించడం జరిగిందని, డిసెంబర్ 02 నుండి జనవరి 12, 2026 వరకు ఆరు వారాలు, ఆరుథీమ్స్‌తో ప్రచారం చేయడం జరుగుతుందనిసైబర్ నేరం జరిగితే వెంటనే 'గోల్డెన్ అవర్'లో ఫిర్యాదు చేయాలని, "డిజిటల్ అరెస్ట్" పోలీస్ శాఖలో లేదని, అలాంటి కాల్స్ మోసం మాత్రమే అని, ఏఐ టూల్స్‌తో ఫోటో మార్ఫింగ్ చేసి ప్రజల్నిబ్లాక్‌మెయిల్ చేస్తున్న కేసులపై భయపడకుండా పోలీసులను సంప్రదించాలన్నారు. బ్యాంకులు ఎప్పుడు OTP/KYC కోసం ఫోన్ చేయవని, అలాంటి కాల్స్‌కు స్పందించవద్దని, ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్న హెచ్చరిక చేశారు. మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావ్, సైబర్ క్రైమ్ టీం, పాలెం యూనివర్సిటీ ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆరపోగు శశికళ



**కొల్లాపూర్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి**

ఎల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆరపోగు శశికళ ఏలూరు వ్యవసాయ రైతు వేదికలో రెండవ సెట్టు నామినేషన్ దాఖలు ఎలక్షన్ అధికారులకు సమర్పించిన ఎల్లూరు గ్రామపంచాయతీ అభ్యర్థి ఆరపోగుల శశికళ. గ్రామ ప్రజలు బలపరిచినభారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్లూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి. ఆరపోగు శశికళ. మంగళవారం రోజు రెండో సెట్ నామినేషన్లు దాఖలు ఎలక్షన్ అధికారులకు సమర్పించారు. వారితోపాటు అధికారులు ఉన్నారు.

## శాంతియుత ఎన్నికలకే ప్రాధాన్యం

### ఇద్గాన్‌పల్లిలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజపూర్ మండల పరిధిలోని ఇద్గాన్‌పల్లిలో పోలీసులు ప్రజలకు, అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ "ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించాలి" అన్నారు. డబ్బు, మద్యం, బహుమతులు తీసుకోవడం నేరం,

ప్రచారం ఉదయం 6 గం. నుండి రాత్రి 10 గం. వరకు మాత్రమే నిర్వహించాలని, సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులకు చర్యలు తీసుకుంటామని, సమస్యలు, బెదిరింపులు గమనిస్తే వెంటనే 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# సాయుధ స్కూల్ విద్యార్థుల విజయకేతనం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 02**

:క్రీడా రంగంలో ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ బెటాలియన్ లో ఉన్న సాయుధ స్కూల్ విద్యార్థుల ప్రతిభ వెలుగులు ఇటీవల కాలంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ఏఎఫ్ఐ, ఎస్ఏఐఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత డిస్టిక్ అథ్లెటిక్ మీట్ లో బెటాలియన్ చెందిన సాయిధ చైతన్య స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలవడం పట్ల బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు అభినందనలు తెలిపారు. కమాండెంట్ మాట్లాడుతూ..క్రీడా రంగంలో బెటాలియన్ సాయుధ స్కూల్ విద్యార్థులు చూపిన ప్రతిభ ప్రశంసనీయమని, వారి విజయంతో పదవ బెటాలియన్ సాయుధ స్కూల్ కు గౌరవం పెరిగిందని అన్నారు.ఈ క్రీడల్లో భాగంగాసి.మల్లికా డిస్కస్ త్రో విభాగంలో బంగారు పథకం సాధించింది మరియు జంగం వైష్ణవి కిడ్స్ జేవిలిన్ త్రో విభాగంలో వెండి పతకం, ఎస్.వినంద ట్రైఆతలోన్ విభాగంలో కాశ్య పతకం, ఎస్సీ భార్గవి డిస్కస్ త్రో కాశ్య పథకం,ఇ.నందిని షార్ట్ పుట్ లో కాశ్య పథకం సాధించారు. అదేవిధంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్రాత పరీక్ష విభాగంలో డి.కీర్తి ద్వితీయ బహుమతి పొందడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థిని కీర్తిని కూడా కమాండెంట్ అభినందించారు.విద్యార్థుల కృషి,క్రమశిక్షణ, పట్టుదల విజయానికి ప్రధాన కారణమని, సాయుధ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్షావలి, స్కూల్ పిటి సయ్యద్ హైదర్ పాషా ని కమాండెంట్ అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కూడా ఇలాగే ప్రతిభ కనబరచాలని స్కూల్ విద్యార్థులకు కమాండెంట్ సూచించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆర్పి సింగ్, ఆర్ఎస్ఐ తిరుపతి, ప్రసన్న కుమార్, ప్రిన్సిపాల్ శిక్షావలి,పిటి హైదర్ పాషా ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సింగోటం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ నుండి నామినేషన్ వేసిన ఆదిరాల గౌడ్



**కొల్లాపూర్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆదిరాల యాదన్న గౌడ్ భారత రాష్ట్ర సమితి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి ఆదిరాల యాదన్న గౌడ్ తన సొంత ఇంటి దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి వ్యవసాయ రైతు వేదిక ఆవరణలో నామినేషన్ పత్రాలను ఎలక్షన్ అధికారులకు సమర్పించుకున్నారు. వారితోపాటు గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు ఎలక్షన్ అధికారులు ఉన్నారు.

## స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న హంపి పీఠాధిపతి



**మల్దకల్ డిసెంబర్ 02(ప్రజా జ్యోతి డివిజన్):**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్ణాటకలోని హంపి పీఠాధిపతులు విరూపాక్షి విద్యారణ్య భారతిస్వామి మంగళవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆ భగవంతుడు ఏ రూపంలో ఉన్న భక్తులను అనుగ్రహిస్తారని తెలిపారు.ఇందుకు తగిన రెండు దృష్ట్యాంతాలను స్వామివారు భక్తులకు వివరించారు.అనంతరం స్వామీజీని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భక్తులను స్వామీజీ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు,బాబురావు, మధుసూదన్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు,శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డాకుల సర్పంచ్ ఎన్నిక..చాలా కాస్ట్లీ గురూ..

**-మినిమం 50 లక్షలు.. మాక్సిమం 30 లక్షలు**

**-సర్పంచ్ అభ్యర్థి ఎంత ఖర్చు పెడితే.. అంత లాభం**

**-రెండున్నర లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని ఎన్నికల సంఘం**

**-ఊహూ...మాకు తోచినంత పెడతాం...లెక్కలు చూపం.. అభ్యర్థులు.**

**-ఒకవైపు డబ్బు.. మరోవైపు అభ్యర్థి మంచితనం**

**-నేడే నాముసేషన్లు ప్రారంభం**

**అడ్డాకుల. డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల సర్పంచ్ ఎన్నిక.......చాలా కాస్ట్లీ గురూ...... అంటూ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గతంలో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్ని లక్షలైనా సరే సర్పంచ్ స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, రెబల్స్ (ఇండిపెండెంట్) అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అడ్డాకుల సర్పంచ్ స్థానానికి మినిమం 50 లక్షలు, మాక్సిమం 30 లక్షలు, ఒక్కొక్క వార్డు సభ్యులకు రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టైనా సరే గెలుపే ధ్యేయంగా అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి ఎంత ఖర్చు పెడితే, అంత లాభమని, ఒకవైపు డబ్బు, మరోవైపు అభ్యర్థి మంచితనంపై విజయం ఆధారపడి ఉంటుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 237/3 నిబంధనలు, 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల కంటే ఎక్కువ జనాబా ఉన్న గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రెండున్నర లక్షలు, వార్డు సభ్యులు 50 వేలు, 5 వేల కంటే తక్కువ జనాబా ఉన్న గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి 1లక్ష 50 వేలు, వార్డు సభ్యులు 30 వేలు మాత్రమే ఖర్చు పెట్టాలని ఎన్నికల సంఘం నిబంధనలు విధించింది. ఊహూ, మాకు తోచినంత పెడతాం, లెక్కలు చూపం, అంటూ అభ్యర్థులు అంటున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మూడో విడత నాముసేషన్లు బుధవారం ప్రారంభమవుతున్నాయి. అడ్డాకుల గ్రామపంచాయతీలో 17 వార్డులు ఉన్నాయి. వార్డుకు రెండు లక్షల చొప్పున ఖర్చు పెడితే 34 లక్షలు అవుతుంది. దీంతోపాటు వార్డు సభ్యుల గ్రామపంచాయతీ ఇంటి బకాయిలు, బ్యానర్లు, పోస్టర్లు, దావతులు, ఎన్నికల రోజు ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్న వలస కూలీలను రప్పించుటకు అయ్యే ఖర్చు, మొత్తం సర్పంచ్ అభ్యర్థి పైన ఆధారపడి ఉంటుంది. ప్రతిరోజు ఇంటింటి ప్రచారం నిర్వహించే సమయంలో ప్రచారంలో పాల్గొన్న వారికి భోజనాల ఏర్పాటు, రాత్రికి మందు ఖర్చులు, సర్పంచ్ అభ్యర్థి పెట్టాల్సిందే. ఇలా అన్ని లెక్కలు చూస్తూ పోతే సర్పంచ్ అభ్యర్థికి మినిమం 30 లక్షలు, మాక్సిమం 50 లక్షలు కావాల్సిందే. ఏది ఏమైనా డబ్బులు ఎవరు ఖర్చు పెడతారో, జనాలు ఎవరికి ఓటు వేస్తారో వేచి చూడాల్సిందే.

## ఇప్పలపల్లి అభివృద్ధి కోసం ముందుకు మహిళా శక్తి - మంగి ఆశ పేరుకు ప్రజాదరణ

### అభివృద్ధి, మహిళల సాధికారతే లక్ష్యం అంటూ ప్రచారం వేగవంతం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి)**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలో ఉన్న మహిళా అభ్యర్థి మంగి ఆశ ఇప్పలపల్లిలో ప్రజాదరణను వేగంగా పెంచుకుంటున్నారు. 'అభివృద్ధి%-%సేవ%-%మహిళల సాధికారత' అనే నినాదంతో ఆమె గ్రామంలో మేకింగ్‌కు భిన్నమైన రాజకీయ సందేశాన్ని ఇస్తున్నారు.గ్రామ అభివృద్ధే తన తొలి లక్ష్యమని పేర్కొన్న మంగి ఆశ, మహిళల ఆరోగ్యం, శుభ్రత, స్వయం సహాయక సంఘాల బలోపేతం, తాగునీరు, గృహవసతి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. పెద్దవారి సంక్షేమం, పిల్లలకు నాణ్యమైన విద్య, మహిళల భద్రత తమ అజెండాలో కీలక అంశాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగి ఆశను ప్రజలకు చేరువైన, బాధ్యతగల నాయకురాలిగా పరిచయం చేస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. మహిళలు, యువత మంగి ఆశకు సానుకూల స్పందన ఇస్తుండటం ప్రచారానికి మరింత వేగం తెచ్చింది. ఇప్పలపల్లిలో సర్పంచ్ ఎన్నికల వేడి పెరుగుతున్న తరుణంలో మంగి ఆశ రాజకీయ రంగ ప్రవేశం స్థానిక రాజకీయాలకు ఉత్సాహాన్ని జోడించింది. గ్రామంలో జనాభిప్రాయం రోజురోజుకు ఆమె వైపు మారుతున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## పార్టీలకు అతీతంగా ప్రజల కోసం స్వతంత్ర శక్తిగా నాగమణి ముందుకు

**- అభివృద్ధి, పారదర్శకత, ప్రజావిశ్వాసమే నా బలం : నాగమణి సందేశం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి )**



ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన నాగమణి, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధినే ఏకైక లక్ష్యంగా పెట్టుకొని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ప్రజల సమస్యలు, అవసరాలు, భవిష్యత్తు ప్రాధాన్యం కలిగిన గ్రామ పాలన కోసం తాను ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. తాగునీటి సమస్య, రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం, మహిళల స్వయం సహాయక సంఘాల శక్తివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల ఏర్పాటులో ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు నాగమణి స్పష్టం చేశారు.'పార్టీల వాగ్దానాలు కాదు, ప్రజల విశ్వాసమే నా శక్తి' అని చెప్పిన నాగమణి, ఇప్పలపల్లిని అన్ని విధాల అభివృద్ధి చెందించే గ్రామంగా నిలబెట్టడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఇప్పలపల్లిలో ఎన్నికల వేడిలో స్వతంత్ర అభ్యర్థి నాగమణి ప్రవేశం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ప్రజా మద్దతుతో ఆమె ప్రచారం ఊపందుకుంటుండడంతో ఎన్నికల పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

# ధ్వజారోహణంతో శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## అధికారుల నిర్లక్ష్యంతో పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలలో తొలిరోజే ఆటంకం







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన వెలిసిన, అతి పురాతనమైన జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణవాడ ఉత్తరాది మఠం నుండి పడమటి అంజన్న ఉత్సవ మూర్తిని పల్లకిలో బ్రాహ్మణులు భక్తులు పట్టణ పురవీధుల గుండా స్వామి నామాలు స్మరిస్తూ చండీ వాయిద్యంతో ఊరేగింపుగా ఆలయం వరకు చేరుకున్నారు.
అనంతరం తీరొక్క పూలతో అలంకరించిన ధ్వజస్తంభానికి ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి ప్రత్యేక పూజలు నిర్వహించి అంకురార్పణంతోపాటు ధ్వజారోహణం చేసి శ్రీ పడమటి ఆంజనేయస్వామి స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళారతి ఇవ్వడం జరిగింది. బ్రహ్మోత్సవాలలో రేపు సాయంత్రం ప్రభోత్సవం, గురువారం సాయంత్రం రథోత్సవం, శుక్రవారం సాయంత్రం పాలఉట్లు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త తెలిపారు.ఇదిలా ఉంటే శ్రీ పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని బ్రాహ్మణవాడ ఉత్తరాది మఠం నుండి అత్యంత పవిత్రంగా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఆలయానికి చేరుకునే మార్గంలో ఉన్న మాంస విక్రయ దుకాణాల నేటి నుండి నాలుగు రోజుల పాటు విక్రయాలు బందు పాటించేలా మున్సిపల్ అధికారులు పోలీసుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజే మంత్రి ఆదేశం ఆచరణకు నోచుకోలేదు. మంగళవారం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం సందర్భంగా పట్టణంలోని ఉత్తరాది మఠం నుండి స్వామివారి ఉత్సవ మూర్తిని పల్లకిలో ఊరేగింపుగా తీసుకొస్తున్న సమయంలో మున్సిపాలిటీ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా చికెన్, మటన్ విక్రయాల షాపులు తెరిచి ఉంచి మాంసం విక్రయించడంపై కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం దీనికి కారణమని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భక్తులు ఆరోపిస్తున్నారు.

# సమాజ శ్రేయస్సుకు విద్యావంతుల సేవలు కీలకం

### – అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):**
సమాజ శ్రేయస్సుకు విద్యావంతుల సేవలు చాలా అవసరమని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారిది ఎనలేని పాత్ర ఉందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ పేర్కొన్నారు. కెమిస్ట్రీ విభాగంలో మణిపూర్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా సాధించిన జాగృతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్‌ను పట్టణ కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. సతీష్ యాదవ్ మాట్లాడుతూ, తొలి రోజు నుండి విద్యా పట్ల పేరుగాంచిన వనపర్తిలో విద్యావంతులు తమ తమ రంగాలలో ప్రతిభ చాటుతూ గౌరవ డాక్టరేట్‌లు సాధించడం గర్వకారణమని అభినందనలు తెలిపారు. వనపర్తిలో మంచి వాతావరణం ఏర్పడటానికి విద్యావంతులే కారణమని, వారిని చూసి విద్యార్థులు ప్రేరణ పొంది భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, శివకుమార్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.


# నేడు సత్యసాయి మందిరంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 02 ప్రజా జ్యోతి**




నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యసాయిమందిరంలో నేడు(బుధవారం)ఉ: 9-00 గంటలనుంచి మ : 12-00 గంటల వరకు ఉచిత కంటిచికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులుతెలిపారు.ఈ శిబిరాన్ని శ్రీ శంకర కంటి ఆసుపత్రినానక్‌రాంగూడ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నారని, ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు %-% క్యాటరాక్ట్ (%జ్ఘుతీఘ్%) గల వారికి ఉచిత శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని,ఎంపికైన రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారాహైదరాబాద్ ఆసుపత్రికి తరలించి, ఆపరేషన్‌అనంతరం మరుసటిరోజు నాగర్ కర్నూల్ కుతరలిస్తారని నిర్వాహకులు తెలిపారు.ఆసక్తి గలవారు ఆధార్ కార్డు / రేషన్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు,మొబైల్ నెంబర్ తో చిబిరానికిరావాలాన్నారు.ఇతర బివరాలకు సెల్ నెంబర్9666032741 లో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



### –పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు






**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 02:**
మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయుడు,అంజి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన పూడూరు గ్రామ మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు కార్యకర్తలు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు మరియు 50 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందుగట్టు మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. బాసు శ్యామల మాట్లాడుతూ..స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.పార్టీలో చేరిన వారుమాజీ సర్పంచులు ఈశ్వర్ నాయుడు,లక్ష్మీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, యాకోబు,రఘు నాయుడు,ఎల్కూర్ నరసింహులు,వెంకటేష్,గంగన్న,జంగంపల్లి నరేందర్,నాగేష్,దాసు,తెలుగు పరుష,గొల్ల నరసింహులు,వడ్ల కృష్ణ,సాకలి శేఖర్, శేఖర్,అశోక్,తిమ్మన్న,వడ్డేరాముడు,గోపాల్,ఈడిగా శంకర్ గౌడ్,వడ్డే ఆంజనేయులు,గణేష్ చింతరేవుల లక్ష్మిరెడ్డి, ముని,మౌర్య,అశోక్,తిమ్మప్ప,మనోహర్,ఆంజనేయులు,రవి,వీరేష్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

### –కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 02:**
ఇటిక్యాల మండలం మొగిలిరావుల చెరువు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమేశ్వర్ రెడ్డి అనుచరులు కిరణ్ రెడ్డి,వెంకటాన్న, మద్దిలేటి,కొందన్న,శివ, హుస్సేన్,వీరేష్,కాంగ్రెస్ పార్టీలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రుక్మానంద రెడ్డి,రావులచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేష్ రాజ,మోష,తిరుమల చారి,రూబేను,భీష్మ నాయుడు కృష్ణ ,ఆటో రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రెండేళ్లలో చేసింది ఏమీ లేదు...!

**- విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదం**

**-మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రాంమోహన్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి):** రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమీ లేకనే తెలుసుకుని జనాలు సీఎం సభకు రాలేదని చూచి మంత్రి కంటతడి పెట్టారని బరాస జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హన్మంతు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,జిల్లా నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాగు నీటీ ప్రాజెక్టులను పూర్తి చేయలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు కట్ట కుండానే 1లక్ష 25ఎకరాలు సాగు నీరు ఇచ్చారని స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి అనడం హాస్యాస్పదంగా ఉంది అని లక్షల ఎకరాలకు సాగునీరు ఎలా ఇచ్చారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే ముఖ్యమంత్రి తీసుకువచ్చిన మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని డీపీఆర్ లేదన్నారు. ఇరిగేషన్ ఎడ్యుకేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేసింది ఏమీలేదు కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కేందుకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదు కానీ స్థానిక ఎన్నికలు సమ్మీవేస్తున్న వేళ బహిరంగ సభలలో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ మాయ మాటలు చెబుతున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇస్తానన్న తులం బంగారం ఎక్కడ ఉందన్నారు. పత్తి కొనూగోలు చేయాలని రైతులకు మద్దతు నిలిచిన మాజీ ఎమ్మెల్యే పై కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఏం చేశామని విజయవసభలు నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వాకిటి శ్రీహరి ఇంతవరకు ఎన్ని గ్రామాలకు రోడ్డు వేశారో చూపించాలని

సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలు,ఉద్యోగాలు, నిరుద్యోగులు,యువకులు, సామాన్య ప్రజలు సంతోషంగా లేరు అందుకే మఖ్తల్ లో నిర్వహించిన విజయోత్సవ సభకు ప్రజలు రాకపోవడం పట్ల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఉన్న వ్యతిరేకత తెలుస్తుందని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్య వైద్య అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గతంలో మఖ్తల్ దవఖానాలో రికార్డు స్థాయిలో సాధారణ కాన్పులో చేసిన ఘనమైన చరిత్ర ఉందని ప్రస్తుతం ఆసుపత్రిలో వేళ్ళ మీద లెక్కపెట్టే కాన్పులు జరుగుతున్నాయని, అందులో మరీ ముఖ్యంగా ఆసుపత్రిలో అపరిశుభ్రతనే కనిపిస్తుంది తప్ప శుభ్రత కనిపించడం లేదని ఇదివరకే ఆసుపత్రిలో చికిత్స కొరకు వెళ్లిన బాధితులు ఫోన్లో ద్వారా తనకు చెప్పుకుంటున్నారని, మరీ ముఖ్యంగా అత్యవసర చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వైద్యులు ఉండటం లేదని తెలుస్తుంది కావున ఈ ప్రాంత శాసనసభ్యులు, దీనికి మంత్రి సమాధానం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో గురుకుల హాస్టల్ లో కల్తీ ఆహారంతో విద్యార్థులు చనిపోయారని దానిపై ప్రభుత్వం సమాధానం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం కొడంగల్ ఎత్తిపోతల పథకం బోగస్ పథకమని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దండుకోవడానికి భూగర్భంలో బారిపైపులను వేసి ఎత్తిపోతల పథకం నీళ్ళు తీసుకేళ్ళడం అంచనాలు పెంచడానికే అన్నారు.

మఖ్తల్- నారాయణపేట- కొడంగల్ పథ్థకంపై కోర్టులో గ్రీన్ ట్రిబ్యునల్లో కేసుకోన సాగుతుందని ఎన్విరాన్మెంట్ ఇతర పర్యావరణ అనుమతి లేవన్నారు.

మఖ్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం పేరు మీద ప్రజాధనాన్ని దండుకునేందుకు అక్కడక్కడ పైపులువేసి ఇప్పటివరకు కోట్ల రూపాయల బిల్లులు డ్రా చేసుకొని కమిషన్లు పంచుకున్నారని ఆయన అన్నారు. 2013 లో కొండగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం గురించి తెరపైకి వచ్చింది.

చిట్టెం నర్సిరెడ్డి హయంలో ఈ పథకం ఉంది అనడం పచ్చి అబద్ధం అన్నారు. చిట్టెం నర్సిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నపుడు సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడున్నారో చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఊరికే సభలు నిర్వహించి మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి యువకులను రెచ్చగొట్టడం సరైంది కాదన్నారు.

సంగంబండ బ్యాక్ వాటర్ నుండి నేరుగా జాయమ్మ చెరుకు నీటిని తీసుకెళ్లి అక్కడి నుండి గ్రావిటీ ద్వారా సాగు నీళ్ళు వదిలే వీలున్న భూగర్భంలో పైపులు వేసి నీటిని తీసుకెళ్లడానికి పథకాన్ని రుపొందించడంతో అంచనాలు పెంచి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దండుకునేందుకు మఖ్తల్- నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు అని ఆరు నెల్లకోసారి ప్రాజెక్టు రూపును మార్చుతున్నారని. ప్రాజెక్టు కోసం భూసేకర్ణ చేస్తున్నారని జనాన్ని మోసం చేస్తున్నారని దీని ప్రజలు గమనిస్తున్నారని అందుకు స్తానిక ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధి చెప్తారని అన్నారు. డిగ్రీ కాలేజ్,కోర్టు తన హయాంలో వచ్చాయని ప్రస్తుతం స్థానిక మంత్రి చెప్పుకోవడమే తప్పన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేకపోవడం వల్లనే సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు జనాలు రాకపోవడంతో మంత్రి వాకిటి శ్రీహరి సభలో ఎలా మాట్లాడారో అందరు గమనించారన్నారు. జిల్లాలో విద్య వైద్యం ఘోరంగా దెబ్బతినిందని,పాఠశాలలో బోధించేందుకు ఉపాధ్యాయులు లేక ఒకపక్క పాఠశాల బిల్డింగులు ఎప్పుడు కుల్తాయో అన్న భయంతో విద్యార్థులు క్లాస్ రూమ్ లో కూర్చోవడంలేదనన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా నాయకురాలు చిట్టెం సుచరిత రెడ్డి, శ్రీనివాస్ గుప్తా,రాజేష్ గౌడ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఊరిని బాగు చేసేవాని ఎన్నుకొనండి

**-సుక్కకి ముక్కకి లొంగకండి గ్రామాన్ని అభివృద్ధి చేసే వాడే కావాలి**

**-డాక్టర్ ప్రేమ్ కుమార్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 02:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచి వారిని ఎన్నుకోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా సుక్కకి ముక్కకి లొంగకుండ మంచి వారి ని ఎన్నుకోని గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలనిగ్రామ అభివృద్ధి సాధ్యం అని అన్నారు.ప్రతి ఓటర్ ఆలోచించి ఓటు వేయాలని గ్రామంలో అభివృద్ధి మీ పిల్లల భవిష్యతు ఆధారపడింది పోటీ చేసిన వారిలో ఎవరైతే మంచి చెయ్యగలరని భావిస్తారో వారిని ఎన్నుకోవాలని. గ్రామ అభివృద్ధి పనుల కోసం ప్రజలు నాయకుడు చుట్టూ తిరగడం మానేసి నాయకుడే ప్రజా సమస్యలను దగ్గర ఉండి తీర్చే రోజులు రావాలని అటువంటి మార్పు కోరే సమాజం మనకు కావాలని కోరారు.

## మాచన్ పల్లిని అభివృద్ధి మార్గంలోకి గ్రామ ప్రజలకు హామీతో ముందుకు వెంకటయ్య

**- ప్రజల అవసరాలకే ప్రాధాన్యం సమస్యల పరిష్కారానికి సంకల్పం**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి ):** మాచన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వెంకటయ్య గ్రామ అభివృద్ధినే తన ఏకైక లక్ష్యంగా ప్రకటించారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు, సమస్యలను శ్రద్ధగా అర్థం చేసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.మాచన్ పల్లిలో రోడ్ల అభివృద్ధి, తాగునీటి సమస్యల నివారణ, విద్యుదీకరణ సౌకర్యాల మెరుగుదల, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం అత్యవసర అంశాలుగా గుర్తించిన వెంకటయ్య, ఈ పనులను ప్రాధాన్యంగా చేపడతానని తెలిపారు. రైతులకు సాగునీటి సౌకర్యాలు కల్పించడం, పంటల విషయంలో సాంకేతిక సహాయం అందించడం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన తన ప్రధాన ప్రణాళికలలో భాగమని పేర్కొన్నారు.“మాచన్ పల్లిని అభివృద్ధి చెందిన గ్రామంగా నిలబెట్టడం నా ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజల నమ్మకం, మద్దతు, నాతోపాటు ఉంటే అభివృద్ధి కచ్చితంగా సాధ్యమే” అని వెంకటయ్య తెలిపారు.ఈ ప్రకటనతో మాచనపల్లిలో ఎన్నికల వాతావరణం మరింత చురుకుదలతో సాగుతోంది.

## క్యాన్సర్ ఉన్నవారికి గద్వాల గవర్నమెంట్ హాస్పటల్ లో చికిత్స

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 02:** ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ఆశా,ఏఎన్ఎం, సూపర్వైజర్ లకు మీటింగ్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమములో డాక్టర్ రాధిక మాట్లాడుతూ..మాత శిశు సంరక్షణ గర్భిణీ స్త్రీలను త్వరగా గుర్తించడం ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బాలింతల సంరక్షణ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమస్య ఉన్నవారికి అన్ని రక్త పరీక్షలు చేసి చికిత్సను అందించాలని తెలిపారు.ముఖ్యంగా మాత శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలను త్వరగా గుర్తించడం ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బాలింతల సంరక్షణ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమస్యలు గర్భిణీ స్త్రీలను 102.108 వాహనములో మాత్రమే తీసుకొని రావాలని తెలిపింది.ముఖ్యంగా ఆరోగ్య సమస్యలున్న గర్భిణీ స్త్రీలను గద్వాలకు తీసుకొని వెళ్లాలని క్యాన్సర్ ఉన్నవారు ఎవరైనా ఉంటే వారికి గద్వాలలో నే చికిత్స అందిస్తున్నారని తెలిపింది.60 సంవత్సరములు పైబడిన వారికి ప్రతి గురువారము పిహెచ్ సీ లోన చికిత్స చేస్తుమని తెలిపారు. ముఖ్యంగా శిశు మరణాలను తగ్గించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో నే ప్రసవాలు జరగాలని సూచించారు పిహెచ్ లో డెలివరీల సంఖ్య పెంచాలని క్షయ,లెప్రసీ, మలేరి.యాడెంగ్యూ వ్యాధులను అరికట్టాలని తెలిపింది ఈవిధంగా సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు.ప్రతి ఆశ కార్యకర్త ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలిపింది.ఈవిధంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను 100% పూర్తిచేయాలని డాక్టర్ రాధిక తెలిపారు.



## పురుగుమందుల దుకాణంలో ఏవో ఆకస్మిక తనిఖీ


**-అధిక ధరలకు విక్రయించినా, నకిలీ క్రిమి సంహారక మందులు అమ్మినా కఠిన చర్యలు : ఏవో, డాకేశ్వర్ గౌడ్**

**చిన్నంబావి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రం మరియు వెల్లటూర్ గ్రామాల్లోని పెస్టిసైడ్ దుకాణాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందేలా చర్యలు తీసుకోవడం ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో ఉన్న స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ఇన్వాయిసులు సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అమ్మే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.అలాగే కాలం చెల్లిన పురుగుమందులు, నిషేధిత క్రిమిసంహారక మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మరాదని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డు మరియు ధరల పట్టిక స్పష్టంగా కనిపించేలా ఉంచాలని ఆదేశించారు. రైతులకు విక్రయించిన ప్రతి ఉత్పత్తికి బిల్లు ఇచ్చే బాధ్యత డీలర్లదేనని హెచ్చరించారు.పై సూచనలు పాటించకపోతే ఇన్సెక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డాకేశ్వర్ గౌడ్ స్పష్టంచేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మండల వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.



# ప్రజల విశ్వాసం, పార్టీ బలం పెంచడం నా తొలి కర్తవ్యం

## సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ అధికారికంగా నియామక పత్రాన్ని అందుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సంజీవ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ "జిల్లా అధ్యక్షుడిగా నాకు అప్పగించిన బాధ్యత చాలా గొప్పది. ఈ పదవి గౌరవం మాత్రమే కాదు, పెద్ద బాధ్యత కూడా. పార్టీ అంచనాలు, ప్రజల ఆశలను నిలబెట్టేందుకు కర్తవ్య నిబద్ధతతో పనిచేస్తాను. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయడం నా ప్రాధాన్యత" అని అన్నారు.కాంగ్రెస్ సిద్ధాంతాలు, రాజీవ్ గాంధీ చూపిన గ్రామ స్థాయి అభివృద్ధి విలువలు, ప్రజా పరిరక్షణ లక్ష్యాల దిశగా అడుగులు వేస్తానని సంజీవ్ స్పష్టం చేశారు."పార్టీ అంతర్గత ఐక్యత, యువతకు ప్రాధాన్యం, ప్రజా సమస్యలపై పోరాటం – ఇవే నా విధానం. నమ్మకం ఉంచిన పార్టీ నేతలకు, నన్ను అభినందించిన కార్యకర్తలకు ధన్యవాదాలు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారాలు సాధించే క్రమంలో వ్యవస్థబద్ధంగా పనిచేస్తాను" అని తెలిపారు.సంజీవ్ ముదిరాజ్ నియామకంతో మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆముదాలపాడు మిథున్ రెడ్డి, ఇతర నాయకులు హాజరయ్యారు.


# ఘనంగా ముగిసిన పిఎం జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్



**నాగర్ కర్నూల్: డిసెంబర్ 02 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయిస్పోర్ట్స్ మీట్ ఘనంగా ముగిసింది.జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,ఫుట్బాల్,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు.ఈ టోర్నమెంట్లోదాదాపు 1,500 వందల క్రీడాకారులు గత రెండు రోజులు మంచి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయవంతంగా స్పోర్ట్స్ మీట్ని నిర్వహించడం జరిగింది.ఈ స్పోర్ట్స్ మీట్లో బాలురు ఖోఖో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూడుకుర్తి ప్రథమ స్థానం,ద్వితీయ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ బాలికలఖోఖో పీఎం శ్రీ ఎంజేపి కల్వకుర్తి ప్రథమ స్థానం, కేజీబీవీ కోడేరు కబడ్డీ బాలికలు ఎం.జె.పికల్వకుర్తి ప్రథమ స్థానం,ద్వితీయ స్థానం కేజీబీవీ కోడేరు బాలుల కబడ్డీలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీపురం ప్రథమ స్థానం ద్వితీయ స్థానం పీఎం శ్రీ గురుకుల పాఠశాల లింగాల, వాలీబాల్ బాలురు ప్రథమ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ ద్వితీయ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబడపల్లి బాలికల వాలీబాల్ ప్రథమ స్థానం పీఎం శ్రీ ఎంజేపి కల్వకుర్తి ద్వితీయ స్థానం గురుకులం అయినోల్ ఈ క్రీడాకారులను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సార్ ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు.జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ నాగేశ్వరరావు,జిల్లా మాజీ సెక్రటరీ పాండు, వెంకటయ్య టోర్నమెంట్ సెక్రెటరీ,సామ రమేష్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# కుడికిల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జూపల్లి భాగ్యమ్మ భర్త రఘుపతిరావు





**కొల్లాపూర్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి**
కుడికిల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జూపల్లి భాగ్యమ్మ భర్త రఘుపతిరావుగ్రామ ప్రజల అండదండలతో కుడికిల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జూపల్లి భాగ్యమ్మ జూపల్లి రఘుపతిరావు ఎలక్షన్ అధికారులకు సమర్పించారు.మన గ్రామ అభివృద్ధి మౌలిక వసతులు మహిళా సాధికారత విద్య%-%ఆరోగ్య రంగాల్లో పారదర్శకతతో ముందుకు వెళ్ళాలంటే జూపల్లి భాగ్యమ్మ భర్త జూపల్లి రఘుపతిరావు గెలిపించండి అభివృద్ధి సాధించండి. వారితోపాటు ఎలక్షన్ అధికారులు సుంకే సూర్య ప్రకాష్ ఉన్నారు.

# నార్లపూర్ గ్రామ సర్పంచిగా అభ్యర్థిగా నామినేషన్ వేసిన మన్నెముని వెంకటయ్య



నార్లాపూర్ గ్రామ సర్పంచ్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి మనేమోని వెంకటయ్య నిన్న మొదటి సెట్ వేశారు రెండవ సెట్టు మంగళవారం రోజు కుడికిల్ల గ్రామ రైతు వేదిక లో రెండో సెట్ నామినేషన్ దాఖలు ఎలక్షన్ అధికారులకు సమర్పించారు. వారితో పాటు గ్రామ ప్రజలు కార్యకర్తలు ఎలక్షన్ అధికారులు.

# స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై మేధోమథనం

### టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మిథున్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
గాంధీభవన్‌లో మంగళవారం నిర్వహించిన టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులు, పూర్వ డీసీసీ అధ్యక్షులు, వివిధ విభాగాల బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సచిన్ సావంత్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, ముఖ్యంగా జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలు, బూత్ స్థాయి బలోపేతం, అభ్యర్థుల ఎంపిక, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలపై విస్తృత చర్చ సాగింది.మిథున్ రెడ్డి సమావేశంలో కీలక సూచనలు చేస్తూ, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేసినట్లు తెలిసింది. కార్యక్రమంలో రాష్ట్రస్థాయి కీలక నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# విద్యార్థులచే మాదిరి పార్లమెంట్ సభనిర్వహణ






**-విద్యార్థులు పార్లమెంట్ సభలపై అవగాహన కలిగి ఉండాలి**
**-మురళీ మోహనాచార్యులు**

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 02ప్రజా జ్యోతి**
బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం పాఠశాల విద్యార్థులచే మాదిరి పార్లమెంట్ సభను నిర్వహించినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన చార్యులు మంగళవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్సభ సమావేశలపై పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రాష్ట్రపతిగా కె.తులసి, లోక్సభ స్పీకర్ గా జీ గీత,ప్రధానమంత్రిగా స్వాతి, ప్రతిపక్ష నాయకుడిగా హిమవంతు,పార్లమెంట్ కార్యదర్శిగా పి.వి పావని,మరియు వివిధ శాఖ మంత్రులుగా విద్యార్థులు చురుగ్గా పాల్గొని దేశంలోని వివిధ సమస్యలపై ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం.కృష్ణ కుమార్,హుస్సేన్,హనుమంత్ రెడ్డి, వెంకటస్వామి,నాగిరెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

